# ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. బీర్కూర్. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, దోంగ్లీ, మహమ్మద్‌నగర్, ఎల్లారెడ్డి మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646












-మూగబోనున్న మైక్‌లు
-చివరిరోజు ప్రచారాలతో హోరెత్తిన పట్టణాలు
-హోరాహోరీగా ప్రచారాలు నిర్వహించిన మూడు ప్రధాన పార్టీలు



# ప్రచారానికి తెర.. ప్రలోభాలతో ఎర..

**నాగిరెడ్డిపేట్ (ఎల్లారెడ్డి), ఫిబ్రవరి 9(ప్రజాజ్యోతి):**
మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి సోమవారం తెరపడింది. వారంరోజులుగా పట్టణాల్లో హో రాహోరీగా ప్రచారం నిర్వహించిన పార్టీలు చివరిరోజైన సోమవారం ఝఓన్నిచోట్ల భారీ రోడ్‌షోలతో ఓటర్లను అకట్టుకోనున్నారు.సాయంత్రం ఐదుగంటలకు ప్రచారానికి తెరపడటంతో ఇక ప్రలోభాల పర్వానికి తెరలేవనున్నది. మరో రెండు రోజుల్లో పోలింగ్ జరుగుతుండడంతో ఈ 48గంటలు అభ్యర్థులకు కీలకంగా మారనున్నాయి. గెలుపోటములు నిర్ణయించే సమయం కావడంతో అభ్యర్థులు అస్త్రశస్త్రాలను ఉపయోగిస్తున్నారు.


-మిగతా 2లో..



35 సీట్లతో కామారెడ్డి మున్సిపాలిటీ పై

# కాంగ్రెస్ జెండా ఎగర వేస్తాం

-ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ
-రెండు సంవత్సరాల బిజెపి ఎమ్మెల్యే రమణారెడ్డి కామారెడ్డిఅభివృద్ధికి చేసింది శూన్యం



**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 9**

కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యా లయంలో ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీషబ్బీర్ సోమవారం విలేకరుల సమావేశం నిర్వహి ంచారుఈ సందర్భంగా షబ్బీర్ అలీ గారు మాట్లాడుతూ కామారెడ్డి, నిజామాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ క్లీన్ స్వీప్ చేస్తుంది. కామారెడ్డి మున్సిపాలిటీలో 35 సీట్లు కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.?తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగిసిన సందర్భంగా, ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వం, పాలనపై ప్రజల్లో ఉన్న భారీ సానుకూలతతో కామారెడ్డి కామారెడ్డిలో విజయం సాధిస్తాం.ప్రభుత్వం ఏర్పడిన కేవలం రెండేళ్లలోనే చూపిన అభివృద్ధి, పాలనా రికార్డు వల్ల కాంగ్రెస్ పార్టీకి

-మిగతా 2లో..

నిజామాబాద్ కార్పొరేషన్ ఎన్నికలపై

# పోలీస్ కమిషనర్ సమీక్ష



2 లో

మున్సిపాల్ ఎన్నికల్లో

# హై టెన్షన్

- ప్రధాన పార్టీల్లో గెలుపు భయం
- అత్యధిక స్థానాల కోసం కసరత్తు

2 లో



# ప్రచారానికి తెర..
# ప్రలోభాలతో ఎర..

పార్టీ అభ్యర్థుల తరపున అన్ని పార్టీల నేతలు హోరాహోరీ ప్రచారాన్ని చేపట్టాయి. ఎల్లారెడ్డి మున్సిపాలిటీలో అసెంబ్లీ ఎన్నికలు తలపించేలా మున్సిపల్ ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈసారి ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ, బిఆర్ఎస్ లు ప్రచారంలో దూసుకుపోయాయి. మంత్రులు, ఎమ్మెల్యేతో పాటు మాజీ మంత్రులు, పార్టీ నేతలు అన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థుల గెలుపుకోసం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. పట్టణాలు వారంరోజులుగా మైక్‌లతో హోరెత్తిపోయాయి. ఇక ప్రచారానికి తెరపడడంతో అసలు సిసలైన పర్వం మొదలైంది..

వ్యూహాత్మకంగా మూడు ప్రధాన పార్టీల ప్రచారం

ఎల్లారెడ్డి మున్సిపాలిటీలో గెలుపు కోసం మూడు ప్రధాన పార్టీలు హోరాహోరీగా ప్రచారం నిర్వహించాయి.అభ్యర్థుల కోసం గల్లీ గల్లీ తిరుగుతూ ఇంటింటికి వెళ్లి ఓటు వేయాలని నాయకులు అభ్యర్థించారు. ఆయా పార్టీల అభ్యర్థులు వినూత్న రీతిలో ప్రచారం నిర్వహించి ఓటర్లను ఆకట్టుకున్నారు.ఎల్లారెడ్డిలో బిఆర్ఎస్ తరపున పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,కాంగ్రెస్ పార్టీ తరపున తెలంగాణ మైనారిటీ శాఖ మంత్రి అజారుద్దీన్ లు పాల్గొని ప్రచారం నిర్వహించారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మున్సిపల్ ఎన్నికల ప్రచారం ప్రారంభమైనప్పటి నుంచి నియోజకవర్గాలకే పరిమితమై ప్రతి వార్డులో ప్రచారం నిర్వహించారు. టికెట్ల కేటాయింపులో కూడా ఎలాంటి గొడవలు జరగకుండా గెలుపు గుర్రాలకే టికెట్లు ఇచ్చారు. టికెట్లు రాని వాళ్లకు భవిష్యత్‌లో మంచి పదవులు ఇస్తామని అందరినీ ఏకతాటి పైకి తీసుకొచ్చారు. అందరికంటే ముందుగా ప్రచారం చేపట్టి మున్సిపాలిటీలో దూసుకుపోయారు.



మూగబోనున్న మైక్‌లు..

మున్సిపల్ ఎన్నికలను అన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. పోలింగ్‌కు ఇంకా రెండు రోజుల సమయం ఉండగానే ప్రచారం ముగుస్తుండడంతో మైక్‌లు మూగబోనున్నాయి. ప్రచార పర్వానికి తెరపడనుండడంతో ఇటు పోలీస్ అటు అధికార యంత్రాంగం ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ముమ్మర ఏర్పాట్లు చేపట్టింది. ఇప్పటికే పోలింగ్ స్టేషన్లను గుర్తించి పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు ఆయా జిల్లా కలెక్టర్లు ఏర్పాటు చేస్తున్నారు.

## మున్సిపాల్ ఎన్నికల్లో హై టెన్షన్

**కామారెడ్డి( ఆర్ సి) ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి)**

ఈసారి జరగనున్న కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల ప్రచారం వాడి వేడిగా సాగింది. ప్రధాన పార్టీలైన బి.ఆర్.ఎస్, బిజెపి, కాంగ్రెస్ లా మధ్య పోటాపోటీ పోరు కొనసాగుతోంది. ప్రస్తుత బిజెపి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి స్థానికంగా బలంగా ఉన్నామని గెలుపు తమదే నన్న ధీమాతో ప్రచారంలో జోరు అందుకున్నాడు. మాజీ విప్ గంప గోవర్ధన్ గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను మరోసారి ప్రజలకు వివరిస్తూ గెలుపు తనదైనని ఆశాభావం వ్యక్తం చేశాడు. ప్రభుత్వ సలహాదారైన షబ్బీర్ అలీ రాష్ట్ర లో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సేవలను గురించి, మునుముందు అమలు చేయబోయే పథకాలను గురించి ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధికి అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చాడు. ఈ విధంగా ప్రధాన పార్టీల నాయకులు అభ్యర్థుల కోసం తామే స్వయంగా ప్రచారంలో పాల్గొని ప్రత్యర్థులపై ఒకరిపై ఒకరు సవాళ్లు విసురుకుంటూ ప్రచారాన్ని ముగించారు. సోమవారం సాయంత్రం ఐదు గంటల సమయంతో ఎన్నికల ప్రచారం ముగిసింది.

## ఇకనైనా విశ్వవిద్యాలయాల్లోకి ఆచార్యులొచ్చేనా ?

**– డా.పోలం సైదులు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ**

రామారెడ్డి ఫిబ్రవరి 09 (ప్రజా జ్యోతి)

దేశాభివృద్ధిలో విద్యయొక్క ప్రాధాన్యత గురించి వేరే చెప్పనక్కరలేదు.అందులో ప్రామాణికత కలిగిన ఉన్నతవిద్య ఎంతో అవసరం.అందుకే దేశవ్యాప్తంగా 1338 విశ్వవిద్యాలయాలుంటే అందులో 56 కేంద్ర విశ్వవిద్యాలయాలు,416కి పైగా వివిధ రాష్ట్రప్రభుత్వ పరిధిలోగల విశ్వవిద్యాలయాలు,130కిపైగా డీమ్డ్ విశ్వవిద్యాలయాలు,430కిపైగా ప్రైవేటు విశ్వవిద్యాలయాలు,ఇంకా పలు జాతీయ,రాష్ట్ర విద్యాసంస్థలు నెలకొనగా అందులో 43 మిలియన్ విద్యార్థులు ఉన్నతవిద్యను అభ్యసిస్తున్నారు.ఒక విశ్వవిద్యాలయం పరిపూర్ణంగా పనిచేయాలంటే దానికి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నుంచి వచ్చేనిధులు మరియు ప్రభుత్వనిధులు సకాలంలో అందాలి.అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది, ప్రయోగ వసతులు పూర్తిస్థాయిలో ఉండాలి.వీటితోపాటు విద్యార్థులకు తమ విద్యనభ్యసించుటలో భాగంగా ఏలాంటి ఆర్థికఇబ్బందులు తలెత్తకుండా సకాలంలో స్కాలర్షిప్స్ మరియు ఫెలోషిప్ లు అందాలి.అందులోభాగంగానే దేశవ్యాప్తంగానున్న విశ్వవిద్యాలయాలల్లో ఖాళీగానున్న ఆచార్య,సహాచార్య కొలువులభర్తీ ప్రక్రియను మొదలుపెట్టి వీలైనంతత్వరగా పూర్తిచేయాలని యూనివర్సిటీ గ్రాంట్ కమీషన్ కోరి సంవత్సరాలు గడిచిపోతున్న "ఎక్కడ వేసిన గొంగళి అక్కడే" అన్నట్లుగా మారిపోయింది.ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్రానికి వచ్చేసరికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2013లో అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకం చేపడితే,ఆ తర్వాత 2014లో తెలంగాణ నూతనంగా రాష్ట్రంగా సిద్ధించాక ఏర్పడిన బిఆర్ఎస్ ప్రభుత్వం 2018లో యూనివర్సిటీ కొలువుల రిక్రూట్మెంట్ కు సంబంధించి1061 పోస్టుల భర్తీకి అనుమతినిస్తే,అప్పటి గవర్నర్ దానిని రాష్ట్రపతి ఆమోదం కోసం పంపితే పెండింగ్ లోకి పడిపోయింది. అప్పటినుండి ఇప్పటివరకు యూనివర్సిటీ కొలువుల నోటిఫికేషన్ ను నోచుకోలేని పరిస్థితి దాపురించింది.కొలువులొస్తాయనే కోటిఆశలతో విద్యార్థులు ఉద్యమంలో పాలల్గొని సాధిస్తే ముమ్మాటికీ వారిఆశలు నిరాశలే అయ్యాయని చెప్పడంలో ఎలాంటి అనుమానం అక్కరలేదు.రాష్ట్రంలో అభివృద్ధికని చెప్పుకునే ఎన్ని కార్యక్రమాలు చేపట్టిన,ఎంత పేరు ప్రఖ్యాతలు గావించిన,నియామకాల విషయంలో మాత్రం నిరుద్యోగులపాలిట శాపంగానే మారిపోయిందని చెప్పవచ్చు.తెలంగాణ రాష్ట్రంలోనున్న 11 యూనివర్సిటీలలో భోదనసిబ్బందికి సంబంధించి 2878 పోస్టులుంటే అందులో కేవలం 753 రెగ్యులర్ సిబ్బంది పనిచేస్తున్నారు.

అంటే 2125 పోస్టులు (74శాతం) ఖాళీగా ఉన్నాయి.పరిశోదకవిద్యార్థులకు గైడ్ గా కొనసాగాలన్న,నాణ్యమైన పరిశోదకపత్రాలను సమర్పించాలన్న,కేంద్రంనుండి ప్రాజెక్టులు మరియు నిధులు రావాలన్న ప్రొఫెసర్ల పాత్ర చాలా కీలకంగా ఉంటుంది.కానీ అన్నీ యూనివర్సిటీలలో చాలా డిపార్ట్మెంట్ లలో ఒక్క రెగ్యులర్ ప్రొఫెసర్ లేకపోవడం శోచనీయం.రాష్ట్రంలో అన్నీ యూనివర్సిటీలలో కలిపి 393 ప్రొఫెసర్లకు 212 ఖాళీలు,913 అసోసియేట్ ప్రొఫెసర్లకు 792 ఖాళీలు,1572 అసిస్టెంట్ ప్రొఫెసర్లకు 1114 ఖాళీలున్నాయంటే పరిస్థితి ఎంత ప్రమాదకరంగా ఉన్నదో అర్ధమవుతుంది.పదివేలమంది విద్యార్థులున్న ఆర్జీయుకేటిలో 146 సాంక్షన్ పోస్టులుంటే 19మంది మాత్రమే రెగ్యులర్ సిబ్బంది పనిచేయడం విడ్డూరమైతే,అందులో సైతం కొందరు సెలవులలో ఉండటం గమనార్హం.ఇంచుమించు మిగతా యూనివర్సిటీలలో కూడా అదేతంతు కొనసాగుతుండడం చూస్తుంటే గత దశాబ్దన్నర కాలంగా యూనివర్సిటీలలో చదివే విద్యార్థులకు ఎలాంటి విద్యను అందిస్తున్నామో అవగతమవుతుంది. ప్రత్యేకంగా యూనివర్సిటీలలో ఆచార్య కొలువులకు అర్హతలెలా ఉండాలో గతంలోనే హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఆచార్య ఘంటా చక్రపాణి నేతృత్వంలో నియమించిన కమిటీ పరిశోధించి నివేదికను రచించి అందులో అర్హతలకు సంబంధించి డాక్టర్ అఫ్ ఫిలాసఫీ పూర్తిచేయాలి లేదా నెట్,సెట్,జేఆర్ ఎఫ్ క్వాలిఫైడ్ అయ్యివుండి,అకాడమీక్ రికార్డ్,రీసెర్చ్ పెరఫార్మెన్స్,టీచింగ్ స్కిల్స్ మరియు ఇంటర్వ్యూ ఆధారంగా నియమించాలని నివేదికను ప్రభుత్వానికి అందించడం జరిగింది.కానీ కాంట్రాక్ట్ సిబ్బంది తమకు న్యాయం చేయాలనే డిమాండ్ ను తెరమీదకు తేవడంతో నియామకాలు చేపట్టకుండా ఆపివేయడం జరిగింది."కర్ణుడి చావుకు సవాలక్ష కారణాలు"అన్నట్లు ప్రభుత్వానికి ఒకసాకు లభించినట్లైంది.దాదాపు ఈ అర్హతలు సాదించాలంటే 30 నుండి 40 సంవత్సరాలు వయసు పడుతుంది.ఇలాంటి పోస్టులను గతంలో భర్తీచేసి దశాబ్దన్నరకాలం గడిచిన మరల అంతటి అదృష్టాన్ని నోచుకోలేకపోయిందని చెప్పవచ్చు.

### నిజామాబాద్ కార్పొరేషన్ ఎన్నికలపై
## పోలీస్ కమిషనర్ సమీక్ష

**నిజామాబాద్ రూరల్ ఫిబ్రవరి, 9 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో నిజామాబాద్ డివిజన్ పరిధిలో చేపట్టాల్సిన బందోబస్తు ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐపీఎస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సంబంధిత పోలీస్ అధికారులతో జరిగింది.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, ప్రజలు శాంతియుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించేలా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ తూచా తప్పకుండా పాటించాల్సిందిగా స్పష్టం చేశారు. నిజామాబాద్ డివిజన్ పరిధిలోని సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ముందుగానే గుర్తించి, అక్కడ ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ప్రతి పోలింగ్ కేంద్రం పరిసరాల్లో నిర్దిష్ట దూరం వరకు మార్కింగ్ చేయించి, ప్రచారం, ఎన్నికల గుర్తుల ప్రదర్శనను కట్టడి చేయాలని తెలిపారు. అవసరాన్ని బట్టి స్ట్రైకింగ్ ఫోర్స్ సేవలను వినియోగించి గుంపులను చెదరగొట్టాలని సూచించారు. ఎన్నికలను ప్రభావితం చేసే డబ్బు, మద్యం తదితర అక్రమ రవాణాకు అవకాశం లేకుండా అంతర్‌రాష్ట్ర, అంతర్ జిల్లా సరిహద్దు చెక్‌పోస్టులను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు.

అదేవిధంగా, సంబంధిత పోలీస్ సిబ్బంది ఆయా ప్రాంతాల్లో నిరంతర నిఘా ఉంచి, ముందస్తు సమాచారం సేకరించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని తెలిపారు. ఎన్నికల రోజున సిబ్బంది తెల్లవారుజామునే తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించాలని, ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని సూచించారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే తక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ సమావేశంలో అదనపు డీసీపీ (అడ్మిన్) జి. బస్వారెడ్డి, ఏసీపీ బి. ప్రకాష్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీశైలం, టౌన్ సీఐ శ్రీనివాస్ రాజ్, నిజామాబాద్ నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్, నిజామాబాద్ సౌత్ రూరల్ సీఐ సురేష్, నిజామాబాద్ రూరల్ ఎస్‌హెచ్‌ఓ శ్రీనివాస్, ఎలక్షన్ సెల్ ఇన్‌చార్జ్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి, సీసీఆర్బి ఇన్‌స్పెక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 35 సీట్లతో కామారెడ్డి మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగర వేస్తాం

అఖండ మద్దతు లభిస్తోందని అన్నారు.క్షేత్రస్థాయిలో స్పందన అద్భుతంగా ఉంది. దాదాపు రెండు వంతుల మెజారిటీ దిశగా మేము వెళ్తున్నాం అని ఆయన ప్రకటించారు.కామారెడ్డిలోని 49 వార్డులకు గాను 45 వార్డుల్లో పర్యటించి, ప్రతిరోజూ 12 వార్డుల్లో ముమ్మరంగా సమావేశాలు నిర్వహించామ?10 ఏళ్ల పాలనలో ఏమీ చేయని వారిని, ఎన్నికైన తర్వాత కనిపించకుండా పోయిన వారిని ప్రజలు తిరస్కరిస్తున్నారని ఆయన అన్నారు.ఇందిరా గాంధీ స్టేడియంలో ఇండోర్ స్టేడియం (రూ. 8 కోట్లు), అండర్ గ్రౌండ్ విద్యుత్ సబ్ స్టేషన్లు, గోదావరి తాగునీటి సరఫరా పెంపు (మార్చి చివరి నాటికి 10 మీణ) వరదల్లో ప్రజలు చనిపోతుంటే.. 'వరదలు వస్తుంటాయి, ప్రజలు చనిపోతుంటారు' అని మాట్లాడటం బాధ్యతారాహిత్యం. బాధ్యత గల నాయకులు మాట్లాడే తీరు ఇది కాదు.?అలాగే, అభివృద్ధి పనులపై బీజేపీ ఎమ్మెల్యే ఆసక్తి చూపడం లేదని, సర్వేల పేరుతో కాలయాపన చేస్తున్నారని ఆయన ఆరోపించారు.పదేళ్ల కాలంలో ఒక్క ప్రభుత్వ ఉద్యోగం కూడా ఇవ్వకుండా నిరుద్యోగులను బిఆర్ఎస్ మోసం చేసింది.కులమతాల రాజకీయాలకు తావు లేకుండా, నిజమైన అభివృద్ధిని కాంక్షించి కాంగ్రెస్‌కు ఓటు వేయాలని ఆయన ఓటర్లను కోరారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర ఉమెన్ వెల్ఫేర్ చైర్మన్ నేరెళ్ల శారద, కైలాస్ శ్రీనివాసరావు, పండ్ల రాజు, గూడెం శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సొసైటీ సౌజన్యంతో భారీ రక్తదాన శిబిరం





**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 09. (ప్రజాజ్యోతి)**

పిఆర్టీయు టీఎస్ సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా, కామారెడ్డి జిల్లా పిఆర్టియు భవన్‌లో రెడ్ క్రాస్ సొసైటీ సౌజన్యంతో భారీ రక్తదాన శిబిరం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.

ఈ కార్యక్రమానికి పిఆర్టియు జిల్లా అధ్యక్షులు అల్లాపూర్ కుశాల్ అధ్యక్షత వహించారు. ఈ రక్తదాన శిబిరానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన సుమారు 153 మంది ఉపాధ్యాయులు, పిఆర్టియు నాయకులు రక్తదానం చేసి మానవతా విలువలకు ప్రతీకగా నిలిచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,'పిఆర్టియు సంఘం ఉపాధ్యాయుల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతూ అనేక విజయాలు సాధించడమే కాకుండా, సమాజానికి అవసరమైన ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం. రక్తదానం ద్వారా అనేక ప్రాణాలను కాపాడే అవకాశాన్ని కల్పిస్తున్న పిఆర్టియు సేవాభావం ప్రశంసనీయం. గతంలో కూడా పిఆర్టియు సంఘం వరద సహాయ నిధికి రూ.7 లక్షలు విరాళంగా అందించిన విషయాన్ని గుర్తు చేస్తూ, ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో మానవతా విలువలను మరింత పెంపొందిస్తాయి" అని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి (డిఇఓ) రాజు మాట్లాడుతూ,"పిఆర్టియు సంఘం 50 ఏళ్ల చరిత్రలో భాగంగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంతో పాటు, సమాజ సేవను కూడా లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతోందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టాలని" ఆకాంక్షించారు.

రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ రాజన్న మాట్లాడుతూ,"పిఆర్టియు సంఘం గత ఆరు సంవత్సరాలుగా నిరంతరంగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ, రెండు సార్లు గవర్నర్ ప్రశంసలు అందుకోవడం గర్వకారణం. ప్రస్తుత పరిస్థితుల్లో రక్తదానం అత్యంత అవసరమైందని" పేర్కొన్నారు.

రక్తదాన శిబిరం అనంతరం, ఇటీవల మధ్యకాలంలో పదవీ విరమణ పొందిన పిఆర్టియు సంఘం ఉపాధ్యాయులను, కామారెడ్డి జిల్లా పిఆర్టియు శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు కుశాల్ ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కుశాల్, ప్రధాన కార్యదర్శి పుట్ట శ్రీనివాస్ రెడ్డి, డిఈఓ రాజు, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు రాజన్న, రాష్ట్ర బాధ్యులు మధుసూదన్ రెడ్డి, రమేష్ రెడ్డి, జిల్లా నాయకులు, ఉపాధ్యాయులు, పిఆర్టియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# యూరియా కోసం ఫర్టిలైజర్స్ యాప్‌లో బుకింగ్ తప్పనిసరి



**రాజంపేట, ఫిబ్రవరి 9 (ప్రజాజ్యోతి)**

యూరియా అవసరమైన రైతులు తప్పనిసరిగా 'ఫర్టిలైజర్స్ యాప్' ద్వారా బుకింగ్ చేసుకోవాలని రాజంపేట వ్యవసాయ అధికారి శృతి సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ఈ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిందని ఆమె తెలిపారు. ఎకరాకు రెండున్నర బస్తాల చొప్పున యూరియా పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. యాప్‌లో పేరు నమోదు చేసుకోకుండా నేరుగా ఎరువుల దుకాణాలకు వెళ్లిన రైతులకు యూరియా అందజేయబోమని స్పష్టం చేశారు. యాప్ ద్వారా ముందుగా బుకింగ్ చేసుకున్న రైతులకు మాత్రమే ఎరువులు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ విధానం ద్వారా ఎరువుల పంపిణీలో పారదర్శకత పెరుగుతుందని, నిజమైన రైతులకే లబ్ధి చేకూరుతుందని అన్నారు. రైతులు ఈ ప్రభుత్వ వెసులుబాటును సద్వినియోగం చేసుకొని సమయానికి యూరియా పొందాలని ఆమె కోరారు.

## ఆరోగ్య శిబిరం నిర్వహణ

**కామారెడ్డి (ఆర్ సి) ఫిబ్రవరి 9 భిక్కనూరు (ప్రజాజ్యోతి)**

భిక్కనూరు పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు దివ్య ఆధ్వర్యంలో, సిద్ధ రామేశ్వర నగర్ లో గల తెలంగాణ గురుకుల పాఠశాల, కళాశాలలో ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పిల్లలకు, చికిత్స చేసి మందుల పంపిణీ చేయడం జరిగింది. వసతి గృహంలోని వంటశాల, డైనింగ్ హాల్ లో పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. విద్యార్థినీ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ రఘు, వైస్ ప్రిన్సిపల్ కిషన్, హెల్త్ సూపర్వైజర్ రాజు, వైద్య విస్తరణాధికారి వెంకటరమణ, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# కుటుంబంలో మానసిక ఆరోగ్యం ముఖ్యమైనది

**సోషల్ మీడియా వ్యామోహం యువతను తప్పుదోవ పట్టిస్తోంది**

**సైబర్ మోసల పట్ల జాగ్రతాగా ఉండాలి**

**యువతలో పెరుగుతున్న ఒత్తిడి,కుంగుబాటు**

**సదాశివనగర్ ఫిబ్రవరి 9 (ప్రజాజ్యోతి)**

ఇన్స్ పైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ (ఐ.యస్.ఆర్ డి) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సదాశివ నగర్ ప్రగతి, వెలుగు గ్రామ సంఘాల సమావేశంలో పాల్గొని మానసిక ఆరోగ్యం, సామాజిక మాద్యమల వల్ల ఎదురవుతున్న సమస్యలు, మాదక ద్రవ్యాల వినియోగంలో యువత, ప్రజలు మరియు సైబర్ నేరాలుఅంశాల పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి అమృత రాజేందర్ మాట్లాడుతూ కుటుంభంలో మానసిక ప్రశాంతత కోల్పోతే కుటుంభం మరియు పిల్లలపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. పిల్లలు చదువువుపై ప్రత్యేక శ్రద్ద చూపించరు కుటుంభం మానసికంగ ఆరోగ్యంగా ఉన్నప్పుడు అన్నీ సక్రమమంగా జరుగుతాయి. ఒకప్పుడు పట్టణాలకు పరిమితం అయిన మాదక ద్రవ్యాల వినియోగం నేడు విపరీతంగా పెరిగిపోయింది పిల్లలు మరియు పెద్దలు తేడా లేకుండా మాదక ద్రవ్యాలకు బానిస అయి విద్యార్థులు యువత, కుటుంబ సభ్యులు తమ ఉజ్వల భవిష్యత్తును ఇబ్బంది కర పరిస్థితులలో తీసుకెళ్తున్నారు ఈ వ్యసనాల వల్ల కుటుంబాలకు కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి, సామజిక మాధ్యమాల (వాట్సప్, పేస్ బుక్, ఇంస్టాగ్రామ్, స్నాప్ చాట్,యూట్యూబ్ మొదలగునవి) వినియోగం విపరీతంగా పెరిగిపోయింది విద్యార్థులు తెలిసి తెలియని




వయస్సులో ఆకర్షణ, ఆనందం, వ్యామోహం లో ఉండి వారి జీవితాలను ఇతర వ్యక్తులకు తాకట్టు పెడుతున్నారు ఎక్కువ సమయం సామాజిక మాధ్యమాల్లో గడపకుండ చదువుపై దృష్టి సారించేల చూడాలని తల్లి తండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక పర్యవేక్షణ అవసరం అని సూచించారు. బాలికలకు సమస్యలు ఎదురైతే ధైర్యంగా ఎదుర్కోవాలని అని తెలిపారు. సమావేశంలో గ్రామ సంఘం అధ్యక్షులు జి భూదేవి, యం లలిత, సీసీ ఆంజనేయులు, పర్యవేక్షణ సమాఖ్య ప్రతినిధి లత, గ్రామ సంఘం అద్యక్షులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ మద్దతుగా భిక్కనూరు నాయకులు

- **అభ్యర్థుల గెలుపు కోసం షబ్బీర్ అలీ ప్రచారం**
- **మద్దతుగా బిక్కనూరు నాయకుల ప్రచారం**

**కామారెడ్డి (ఆర్ సి)ఫిబ్రవరి 9 (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి ఈనెల 11న జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థుల తరఫున ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ విస్తృత ప్రచారం చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వంతో అభివృద్ధి సాధ్యమని, జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా నడిపేందుకు తాను ముందు ఉంటానని, కాబట్టి అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి జిల్లా అభివృద్ధికి కృషి చేద్దామని ప్రచారంలో భాగంగా తెలిపాడు. ఈ ప్రచారంలో భిక్కనూరు మండలంలోని అన్ని గ్రామాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని అభ్యర్థుల తరఫున మద్దతును తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి జనరల్ సెక్రటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, బైండ్ల సుదర్శన్, గుడిసె చిన్న యాదగిరి, యాద గౌడ్, బైండ్ల భూపతి, భిక్కనూర్ మండల కాంగ్రెస్ సర్పంచులు పాల్గొని ప్రచారాన్ని ముగించారు.





# ధర్మారావుపేట ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం ప్రారంభం

**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 9 ప్రజా జ్యోతి**


ధర్మారావుపేట గ్రామంలోని ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా చేపట్టిన ఈ రోడ్డు నిర్మాణం వల్ల కాలనీ వాసులకు రాకపోకల సౌకర్యం మరింత మెరుగుపడనుంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని పనులను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలకు సమానంగా అభివృద్ధి ఫలాలు అందేలా గ్రామ పంచాయతీ కృషి చేస్తుందని తెలిపారు. ముఖ్యంగా ఎస్సీ కాలనీల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అశోక్ రెడ్డి, గ్రామ పాలకవర్గ సభ్యులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజలు సీసీ రోడ్డు నిర్మాణానికి సహకరించిన ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

గ్రామంలో అవసరమైన మౌలిక వసతులన్నింటిని దశలవారీగా పూర్తి చేస్తామని గ్రామ సర్పంచ్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ రోడ్డు నిర్మాణం



గ్రామ అభివృద్ధికి ఒక మైలురాయిగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# పేద కుటుంబాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం





## జిల్లా డిసిసి అధ్యక్షుడు మల్లికార్జున్

**నిజాంసాగర్ ప్రజా జ్యోతి జనవరి 9**

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం నిజాంసాగర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ప్రత్యేక కార్యక్రమం జరిగింది. కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాల కింద అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సహాయ చెక్కులను జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ అందజేశారు.

ఈ కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఒక్క అర్హుడికి నేరుగా సాయం చేరడం మా ప్రాధాన్యం. ప్రజా సంక్షేమాన్ని ముందుగా ఉంచి, లబ్ధిదారుల సమస్యలను పరిష్కరించడం ప్రతి ప్రభుత్వ, పార్టీ ప్రతినిధి కర్తవ్యం" అని చెప్పారు. కార్యక్రమంలో పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్, నిజాంసాగర్ ఎమ్మార్వో భుజంగరావు, ఎంపీడీవో శివకృష్ణ తదితర అధికారులు పాల్గొన్నారు.

లబ్ధిదారులు సంతోషంతో చెక్కులను స్వీకరించి, ప్రభుత్వ సేవలపై తమ కృతజ్ఞతలు తెలిపారు. ప్రాంతీయ ప్రజల అభిప్రాయాలు కూడా ఈ కార్యక్రమం సార్వజనీన స్వభావాన్ని ప్రతిబింబించాయి. "మాకు ఈ విధమైన సహాయం దొరకడం చాలా గొప్ప అనుభవం. ప్రభుత్వ పథకాల ద్వారా నేరుగా మాకు ఇంత సహాయం రావడం గర్వంగా ఉంది" అని లబ్ధిదారులలో కొందరు పేర్కొన్నారు. ఈ విధమైన ఆర్థిక సహాయం కార్యక్రమాలు పేద, మధ్యతరగతి కుటుంబాల జీవితాల్లో నేరుగా సానుకూల ప్రభావం చూపుతున్నాయి. ప్రభుత్వ పథకాలు అర్థవంతంగా అమలు చేయబడటం ద్వారా స్థానిక ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించడం లక్ష్యంగా ఉంది.

కార్యక్రమం సజావుగా ముగిసింది, తదుపరి దశలో మరిన్ని లబ్ధిదారులకు ఇలాంటి సాయం అందించడానికి స్థానిక అధికారులు, పార్టీ నాయకులు ప్రయత్నాలు కొనసాగిస్తారు.

# హోరాహోరిగా బిఆర్ఎస్ ప్రచారం

- భిక్కనూర్ బిఆర్ఎస్ నాయకుల మద్దతు
- అత్యధిక స్థానాల్లో విజయం దిశగా
- గెలుపే లక్ష్యంగా ప్రచారంలో గంప గోవర్ధన్



**కామారెడ్డి (ఆర్ సి) ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి)**

కామారెడ్డి మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా అత్యధిక స్థానాల్లో గెలుపు దిశగా బిఆర్ఎస్ హోరాహోరీ పోరులో దూసుకుపోతోంది. బిఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా మాజీ విప్ గంప గోవర్ధన్ తనదైన వ్యూహరచనతో గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి పథకాలను ప్రజలకు గుర్తు చేస్తూ, ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం గురించి వివరిస్తూ ప్రచారం చేశారు. అదేవిధంగా 33 వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి కుంభాల రవికి మద్దతుగా భిక్కనూరు పట్టణ బిఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు.

## తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ మెగా హెల్త్ క్యాంప్






**రామారెడ్డి ఫిబ్రవరి 9 (ప్రజాజ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, ఎస్ ఎస్ కె, కేంద్రం జిజిహెచ్ కామారెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో రామారెడ్డి మండలంలోని రెడ్డి పేట గ్రామంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ నాగులపల్లి రాజేందర్ హాజరై వైద్య సేవల గురించి వివరించడం జరిగింది. డాక్టర్ స్నేహ హెచ్ఐవి, హెచ్బిఎస్, సేవల గురించి వివరించి అవసరమైన వారికి పరీక్షలు చేయడం జరిగింది. దీనిలో భాగంగా సుమారుగా గ్రామంలో 70 మందికి రక్త పరీక్షలు,164 మందికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి రెడ్డి పేట, రామారెడ్డి మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ వేణుమాధవ్,డాక్టర్ సురేష్,సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్నేహ,ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

## కరెంట్ షాక్‌తో యువకుడి దుర్మరణం



**గాంధారి, ఫిబ్రవరి 9 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని వండ్రికల్ గ్రామ శివారులో జరిగిన విషాద ఘటనలో ఓ యువకుడు కరెంట్ షాక్‌కు గురై మృతి చెందిన ఘటన సోమవారం

చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన వేముల కిషన్‌రావు (25) తన మేకలకు మేత కోసం వండ్రికల్ గ్రామ శివారులోని కోల్ మత్తడి ఒర్రె వద్ద ఉన్న మేడి చెట్టుపైకి ఎక్కాడు. చెట్టు కొమ్మలు కొట్టేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో చెట్టు మధ్యగా వెళ్తున్న 11 కేవీ విద్యుత్ వైర్లను గమనించకపోవడంతో తల వద్ద తీవ్ర విద్యుత్ షాక్ తగిలి, చెట్టుపైనే అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టినట్లు ఎస్.ఐ. ఆంజనేయులు తెలిపారు. మృతుడికి కేవలం 21 రోజుల పసికందు కుమారుడు ఉన్నాడని తెలిపారు. మృతుని తండ్రి శ్యామ్‌రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ. వెల్లడించారు. ఈ ప్రమాద ఘటన గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## సీఎం కప్ రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు పోతంగల్ కలాన్ విద్యార్థినులు

**గాంధారి, ఫిబ్రవరి 9 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని పోతంగల్ కలాన్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు సీఎం కప్ రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికై మండలానికి గర్వకారణంగా నిలిచారు. కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలంలో ఇటీవల నిర్వహించిన బాలికల ఫుట్‌బాల్ సెలెక్షన్ పోటీల్లో ప్రతిభ కనబరిచి, కె. నిషిత, బి. రేఖ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ నాగరాజు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగారావు మాట్లాడుతూ, ఎంపికైన విద్యార్థినులు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో జరగనున్న రాష్ట్ర స్థాయి సీఎం కప్ ఫుట్‌బాల్ పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థినులను పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ సర్పంచ్ అనుశ్రీ బాల్‌రాజు, ఉపసర్పంచ్ సంజీవ్ రెడ్డి, యువకులు, గ్రామస్తులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.




## వైభవంగా బీరప్ప ఉత్సవాలు

**సదాశివనగర్ ఫిబ్రవరి 9 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండలంలోని తిమ్మాజి వాడి గ్రామంలో ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా బీరప్ప ఉత్సవాలు కురుమ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. వివిధ గ్రామాల నుండి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# బిజెపి కౌన్సిలర్లు ఏ ఒక్కరు అవినీతి చేసిన వచ్చే ఎలక్షన్లో నేను ఓట్లు అడగను

## ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి

**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 9**

ఎన్నికల ప్రచారం చివరిరోజు సందర్భంగా కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని దేవునిపల్లి మల్లన్న ఆలయం నుంచి పట్టణంలోని 49 వార్డుల్లో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. వందలాది బైకులు, 49 మంది కౌన్సిలర్ అభ్యర్థులకు సంబంధించిన ప్రచార వాహనాలతో కామారెడ్డిలో లో కాషాయ జెండాలు రెపరెపలాడాయి. అనంతరం నిజాంసాగర్ చౌరస్తాలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మూడు సంవత్సరాలలో 49 మంది కార్యకర్తలు ఏ ఒక్కరు కూడా అవినీతికి పాల్పడిన వచ్చే ఎలక్షన్లలో నేను వచ్చి మీ ముందుకు ఓట్లు అడగను అని తెలియజేశారు. కామారెడ్డి భవిష్యత్తు పట్టణ ప్రజల చేతిలో ఉందన్నారు. కబ్జాదారులు కావాలా..? అభివృద్ధి కావాలా..? సేవ చేసేవాళ్లు కావాలా..? సెటిల్మెంట్లు చేసేవాళ్లు కావాలా..? ప్రజలే ఆలోచించుకోవాలన్నా అని అన్నారు. ప్రతి ఒక్కరూ భారతీయ జనతా పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు.



# ఇద్దరు దొంగల అరెస్టు

## – ఎస్ఐ పి. రాజశేఖర్

**రామారెడ్డి ఫిబ్రవరి 09 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంతో తోపాటు ఇతర మండలాల లో దొంగతనాలకు పాటుపడుతున్న ఇద్దరు దొంగల అరెస్టు చేయడం జరిగింది. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం ఈనెలశుక్రవారం రెడ్డిపేట ఎల్లమ్మ టెంపుల్ లో, సింగరాయపల్లి పెద్దమ్మ టెంపుల్ లో, మాచరెడ్డి లోని ఇస్సాయిపేట టెంపుల్ లో దొంగతనం చేసిన డిచ్పల్లి నడిపల్లి గ్రామానికి చెందిన రుద్రబోయిన గణేష్, కామారెడ్డికి చెందిన నిమ్మ బోయిన సురేష్ లను రామారెడ్డి పోలీసు వారు,మాచరెడ్డి పోలీస్ వారు సంయుక్తంగా చాకచక్యంగా పట్టుకొని వారి వద్ద నుండి రెండు బైకులు మరియు కేసుకు సంబంధించిన నగదును స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. వీరిద్దరిపై గతంలో దాదాపు 40 కేసుల వరకు ఉన్నాయి. ఈ యొక్క కేసును చాకచక్యంగా చేదించిన కామారెడ్డి




రూరల్ సీఐ రామన్ ని రామారెడ్డి ఎస్ఐ పి. రాజశేఖర్, మాచారెడ్డి ఎస్సై అనిల్, రామారెడ్డి సిబ్బంది శ్రావణ్, రాజు, మాచరెడ్డి సిబ్బంది. సిద్ధిరాములను ఏఎస్పీ అభినందించడం జరిగింది.

# గ్రామంలో సిసి రోడ్ డ్రైనేజీ మురికి కాలం లేకుండా శుభ్రమైన వాతావరణ కల్పించడమే మా లక్ష్యం

## సర్పంచ్ కిషన్

**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ) ఫిబ్రవరి. 9**

ఇందల్వాయి మండల కేంద్రంలోని తిరుమన్ పల్లి గ్రామపంచాయతీ పరిధిలో గ్రామసభ. ఈ గ్రామ సభ లో గ్రామ అభివృద్ధికి సంబంధించి పనులు కీలక అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు. గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీలు మురికి కాలువ లేకుండా పరిశుభ్రమైన వాతావరణం కల్పించడమే తమ లక్ష్యమని గ్రామ సభలో గ్రామ సర్పంచ్ తెలిపారు. అవసరం ఉన్న ప్రాంతాల్లో మురికి కాలువలు నిర్వహించి. సీసీ రోడ్లు వేయాలని అలాగే ప్రతి ఒక్కరికి స్వచ్ఛమైన మంచి లేదు అందించేలా చేయను తీసుకోవాలని తీర్మానించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సెక్రెటరీ శ్రీధర్ మాట్లాడుతూ హౌస్ టాక్స్ నల్ల బిల్లు వంటి పనులు వసూలు 90 శాతం పూర్తి అయినట్టు తెలిపారు గ్రామంలో ఎలాంటి సమస్య లేకుండా అభివృద్ధి దిశగా ముందుకు తీసుకువెళ్లడమే ప్రధాన లక్ష్యమని గ్రామంలో ఎలాంటి సమస్యలు లేకుండా అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లడమే తమ ప్రధాన రక్షమని గ్రామ సర్పంచ్ కిషన్ అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు గ్రామ అభివృద్ధి కమిటీ పాల్గొన్నారు



# గర్గుల్లో వై ఆర్ జి కె లింక్ వర్కర్ స్టీమ్ ప్రోగ్రాం పాల్గొన్న సర్పంచ్ చింతల దివ్య రవి తేజ గౌడ్

**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 9 ప్రజా జ్యోతి**

కామారెడ్డి జిల్లా గర్గుల్ గ్రామంలో వై ఆర్ జి కేర్ లింక్ వర్కర్ స్కీమ్ ప్రోగ్రామ్ వారు, గ్రామ పంచాయతీ పాలక సంస్థ వారి సహకారంతో ఆరోగ్య మరియు రక్త పరీక్షల కేంద్రం ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలక మండలి సర్పంచ్ చింతల దివ్య రవితేజగౌడ్ గారు, ఉప సర్పంచ్ ప్రవీణ్ కుమార్ గారు ఇతర పాలక వార్డు మెంబెర్స్, పంచాయతీ కార్యదర్శి శోభా గారు, ఎమ్మెల్యేడా. ఎం ఉష, ఏఎన్ఎం స్వప్న, లక్ష్మీ, ఆశ వర్కర్లు, వై ఆర్ జి కేర్ లింక్ వర్కర్ స్కీమ్ ప్రోగ్రామ్ డి ఆర్ పి సుధాకర్, సి.ఎల్.డబ్లు లు హరిప్రియ, వరలక్ష్మి లు, ఐకెపి వివో లీడర్స్ హరిత, సుజాత, ఆటో డ్రైవర్ యూనియన్ రాజు, బైరయ్య లు పాల్గొన్నారు, ఇందులో సుమారు 89 మంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆరోగ్య మరియు రక్త పరీక్షలు చేయించుకున్నారు, అలాగే ఎం.ఎల్.హెచ్.పి వారు బిపి షుగర్, మలేరియా, హెచ్ఐవి సేపిల్స్ పరీక్షలు కూడా నిర్వహించినారు. డి ఆర్ పి సుధాకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గ్రామంలో హెచ్ఐవి నిర్మూలన కోసం పాటుపడాలని, వై ఆర్ జి కేర్ లింక్ వర్కర్ స్కీమ్ ప్రోగ్రామ్ లో పాలి భాగస్తులు గా నిలవాలని యువత పాత్ర ఉండేలా యువత చూడాలని గ్రామస్తులలో హెచ్ఐవి అవగాహన కల్పించాలని కోరారు. ఇందుకు పాలక వర్గం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని, లింక్ వర్కర్ స్కీమ్ ప్రోగ్రామ్ సిబ్బందికి అభినందనలు తెలిపారు.

# యూరియా కోసం ఫర్టిలైజర్స్ యాప్‌లో బుకింగ్ తప్పనిసరి



**కామారెడ్డి రూరల్ , ఫిబ్రవరి 9 (ప్రజాజ్యోతి)**

యూరియా అవసరమైన రైతులు తప్పనిసరిగా 'ఫర్టిలైజర్స్ యాప్' ద్వారా బుకింగ్ చేసుకోవాలని ఇస్రోజీవాడి వ్యవసాయ అధికారి దేవేంద్ర సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ఈ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిందని ఆమె తెలిపారు. ఎకరాకు రెండున్నర బస్తాల చొప్పున యూరియా పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. యాప్‌లో పేరు నమోదు చేసుకోకుండా నేరుగా ఎరువుల దుకాణాలకు వెళ్లిన రైతులకు యూరియా అందజేయబోమని స్పష్టం చేశారు. యాప్ ద్వారా ముందుగా బుకింగ్ చేసుకున్న రైతులకు మాత్రమే ఎరువులు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ విధానం ద్వారా ఎరువుల పంపిణీలో పారదర్శకత పెరుగుతుందని, నిజమైన రైతులకే లబ్ధి చేకూరుతుందని అన్నారు. రైతులు ఈ ప్రభుత్వ వెసులుబాటును సద్వినియోగం చేసుకొని సమయానికి యూరియా పొందాలని ఆమె కోరారు.

# మహాశివరాత్రికి గాంధారి లక్ష్మమ్మ మందిరంలో పార్థివ లింగ ప్రతిష్ఠ

**గాంధారి, ఫిబ్రవరి 9 (ప్రజాజ్యోతి)**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గాంధారి లక్ష్మమ్మ మందిరంలో ప్రతి సంవత్సరం నిర్వహించే విధంగా ఈ ఏడాదీ పార్థివ లింగ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు లబనా సమాజ్ అధ్యక్షులు తాన్ సింగ్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా పార్థివ శివలింగ పూజలు, అభిషేక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు చెప్పారు. పార్థివ లింగ పూజకు ప్రత్యేకమైన విశిష్టత, ప్రాముఖ్యత ఉన్నట్లు శివ పురాణం సహా 18 పురాణాలలో ప్రస్తావించబడిందని ఆయన పేర్కొన్నారు. స్వర్ణ లింగం, వెండి లింగం, పాదరస లింగం, రాతి లింగాల కంటే పార్థివ లింగానికి అధిక ఫలితం లభిస్తుందని పురాణాలు పేర్కొంటున్నాయని వివరించారు. శ్రీరాముడు లంకపై విజయం సాధించిన అనంతరం రావణహత్య దోష నివారణార్థం సముద్ర తీరంలో సీతారాములు పార్థివ లింగాన్ని స్థాపించి 30 రోజులపాటు కఠోర దీక్షతో జలాభిషేకాలు నిర్వహించిన సంఘటనను ఉదాహరణగా ఆయన వివరించారు. ఆ స్థలమే నేటి రామేశ్వరం (రామనాథ స్వామి ధామం)గా ప్రసిద్ధి చెందిందని తెలిపారు. అందువల్ల ఈ మహాశివరాత్రి సందర్భంగా గాంధారి లక్ష్మమ్మ ఆలయంలో పార్థివ లింగం స్థాపించనున్నందున భక్తులు అధిక సంఖ్యలో హాజరై దర్శించుకుని తరించాలని తాన్ సింగ్ నాయక్ పిలుపునిచ్చారు.

# పాఠశాలకు కుర్చీల వితరణ

**నాగిరెడ్డిపేట్, ఫిబ్రవరి9(ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డిపేట్ మండలంలోని చిన్న ఆత్మకూరు గ్రామంలో గల ప్రాథమిక పాఠశాల, అంగన్ వాడి కేంద్రానికి గ్రామానికి చెందిన సచ్చిత్ రెడ్డి తన పుట్టినరోజు సందర్భంగా సోమవారం కుర్చీలతో పాటు భోజనం తినే ప్లేట్లు,షూలు వితరణ చేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలు జల్సాగా జరుపుకోకుండా విద్యార్థులకు పాఠశాలకు ఉపయోగపడే వస్తువులను అందించడం గర్వ కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనిత, పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# భీమ్‌గల్‌ను బకాసురుల బారి నుండి కాపాడుకుందాం..

**అభివృద్ధిని అడ్డుకుంటున్న కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి**
**భీమ్‌గల్ పురోగతి ఆగకూడదంటే..కారు గుర్తుకే ఓటు వేయాలి**
**కాంగ్రెస్ నాయకులు సంచుల కొద్దీ డబ్బు తెస్తున్నారు..అప్రమత్తంగా ఉండండి**
**భీమ్‌గల్ నా బిడ్డ లాంటిది.. కంటికి రెప్పలా కాపాడుకుంటా!**



బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి



భీంగల్ ఫిబ్రవరి 9 ప్రజాజ్యోతి
భీమ్‌గల్ మున్సిపాలిటీని రాబందులు, తోడేళ్ల, బకాసురుల బారినుండి కాపాడుకోవాల్సిన బాధ్యత పట్టణ ప్రజలందరిపై ఉందని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. సోమవారం భీమ్‌గల్‌లో చివరిరోజు నిర్వహించిన బీఆర్ఎస్ అభ్యర్థుల భారీ ఎన్నికల ప్రచార ర్యాలీలో ఆయన పాల్గొని ప్రసంగించారు.గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అబద్ధపు హామీలను నమ్మి ప్రజలు మోసపోయారని వేముల విమర్శించారు. "ఒకసారి నమ్మితే మోసం చేసినవాడిది తప్పు.. రెండోసారి కూడా నమ్మితే నమ్మినవాడిదే తప్పు అవుతుంది" అని పేర్కొంటూ, ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన ఈ రెండేళ్లలో భీమ్‌గల్‌లో ఒక్క పైసా పని కూడా జరగలేదని ధ్వజమెత్తారు.

బీఆర్ఎస్ హయాంలో మంజూరైన అభివృద్ధి పనులను కాంగ్రెస్ నాయకులు అడ్డుకున్నారని వేముల ఆవేదన వ్యక్తం చేశారు రూ. 11.5 కోట్ల నిధులు: తాను మంజూరు చేయించిన సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను రెండేళ్లుగా నిలిపివేశారని ఆరోపించారు.100 పడకల ఆసుపత్రి 80 శాతం పనులు పూర్తయిన ఆసుపత్రిని ఎందుకు పూర్తి చేయలేదని మహేష్ కుమార్ గౌడ్‌ను ప్రశ్నించారు.భీమ్‌గల్ ప్రజల సౌకర్యార్థం తాను తెచ్చిన బస్సు డిపోను ఈ ప్రభుత్వం మూసివేసిందని మండిపడ్డారు. రైతులకు ఉపయోగపడే మార్కెట్ పనులను కూడా కాంగ్రెస్ అటకెక్కించిందన్నారు.డబ్బులతో ఓట్లు కొనాలని చూస్తున్నారుఎన్నికలు రాగానే కాంగ్రెస్ నాయకులు సంచులు పట్టుకొని వస్తున్నారని, ఒక్కో వార్డుకు లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తూ ఓట్లు కొనాలని చూస్తున్నారని విమర్శించారు. "డబ్బులు ఇస్తే తీసుకోండి.. కానీ ఓటు మాత్రం కారు గుర్తుకే వేయండి" అని ఆయన పిలుపునిచ్చారు. భీమ్‌గల్‌ను దోచుకోవడానికి సిద్ధంగా ఉన్న బకాసురుల చేతుల్లో పెట్టవద్దని హెచ్చరించారు.

అసెంబ్లీ ఎన్నికలప్పుడు రేవంత్ రెడ్డి చెప్పిన అబద్ధపు హామీలే ఇప్పుడు మున్సిపల్ ఎన్నికలు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ భీంగల్‌కు వచ్చి "ఇవి చేస్తాం... అవి చేస్తాం" అంటూ హామీల వర్షం కూరపిస్తున్నాడు.అయన కొత్తగా చెప్పింది ఏమి లేదు.కానీ గతంలో భీంగల్ ప్రజలకు కష్టకాలం వచ్చినప్పుడు ఆయన ఎక్కడ ఉన్నారు అనే ప్రశ్నకు సమాధానం చెప్పాలి.
భీంగల్ ప్రభుత్వ ఆసుపత్రి పనులు ఆగిపోయినప్పుడు ఎందుకు రాలేదు?
నేను తీసుకొచ్చిన రూ.11 కోట్ల అభివృద్ధి పనులను కావాలనే నిలిపివేసినప్పుడు ఎందుకు స్పందించలేదు?
భీంగల్ మార్కెట్ యార్డు నిర్మాణం పూర్తిగా పూర్తి కాకుండా నిలిచిపోయినప్పుడు ఎందుకు పట్టించుకోలేదు?
పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ముగ్గురు కార్పొరేషన్ చైర్మన్లు ఈరవత్రి అనిల్, మానాల మోహన్ రెడ్డి, అన్వేష్ రెడ్డి, బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ సునీల్ రెడ్డి తదితరులు అందరూ కలిసి ఇప్పుడు ఎన్నికలు ఉన్నాయనే కారణంతో భీంగల్‌పై దండయాత్ర చేస్తున్నారు.గత రెండేళ్లుగా భీంగల్ ప్రజల కోసం ఒక్క పని కూడా చేయకుండా, ఇప్పుడు ఎన్నికలు వచ్చాయని "ఇవి చేస్తాం... అవి చేస్తాం" అంటూ ఉపన్యాసాలు ఇవ్వడం ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమే తప్ప, నిజమైన అభివృద్ధి కాదు.
భీంగల్ ప్రజలు ఈ వాస్తవాలను గమనించి, ఎవరు నిజంగా అభివృద్ధి చేశారో... ఎవరు మాటలకే పరిమితమయ్యారో తేల్చే సమయం వచ్చింది.భీమ్‌గల్ అంటే తనకు ఎంతో ప్రాణమని, ఒక తండ్రి తన బిడ్డను ఎలా చూసుకుంటాడో.. భీమ్‌గల్‌ను కూడా తాను అలాగే అభివృద్ధి చేసానని వేముల భావోద్వేగంగా చెప్పారు. మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లను బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే, నిలిచిపోయిన పనులన్నీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపల్ అభ్యర్థులు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్‌ల రద్దుకై ఉద్యమించాలి

## ఫిబ్రవరి 12 సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి: టీయూసీఐ పిలుపు

నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 9 ( ప్రజా జ్యోతి)
బీజేపీ ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు దేశ కార్మికులకు మరణశాసనంగా మారాయని, పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాపాడుకునేందుకు ఉద్యమించాల్సిన అవసరం ఉందని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆర్. రమేష్ పిలుపునిచ్చారు.
కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు 2026 ఫిబ్రవరి 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం సిరికొండ మండల కేంద్రంలో టీయూసీఐ ఆధ్వర్యంలో సమ్మె పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్మికులు వీరోచితంగా పోరాడి ప్రాణత్యాగాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావడం కార్మిక వ్యతిరేక చర్యగా విమర్శించారు.
విద్యుత్తు సవరణ చట్టం--2025, వి.బి--రామ్ జీ చట్టం, విత్తన సవరణ బిల్లు, ఎల్ఐసీలో 100 శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతి వంటి నిర్ణయాలను తక్షణమే ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం సంపన్నుల ప్రయోజనాలకే పని చేస్తోందని ఆరోపించారు. తుగ్లక్ తరహా నిర్ణయాల వల్ల రూపాయి విలువ పతనమైందని, దేశ జీడీపీ క్షీణించి పేదరికం పెరిగిందని విమర్శించారు. కార్మికులు, రైతులు పోరాడి సాధించుకున్న హక్కులను హరిస్తూ వారిని బానిసలుగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.
కాబట్టి కార్మికులు, కర్షకులు, ప్రజానీకం అంతా ఐక్యంగా పోరాడి సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో టీయూసీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎం. అనిస్, జిల్లా నాయకులు ఎస్. కిశోర్, మండల అధ్యక్షుడు కె. రాజన్న, మండల నాయకులు ఎన్. శంకర్, ఎస్. బాలకిషన్, ఎం. సలీమ్, జి. లింగం, ఎన్. లింబాద్రి, డి. సుధాకర్, ఎ. కాశీరం తదితరులు పాల్గొన్నారు.



# తాహెర్ బిన్ అందాన్ 73వ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ





**నిజామాబాద్ రూరల్: ఆగస్టు, 9 (ప్రజా జ్యోతి)**
సిరికొండ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ అందాన్ 73వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాకారం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.
అనంతరం నాయకులు మాట్లాడుతూ, ఉర్దూ భాషాభివృద్ధి, మైనారిటీ సంక్షేమానికి తాహేర్ బిన్ అందాన్ చేసిన సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఆయనకు మంచి ఆయుష్షు, ఆరోగ్యంతో పాటు భవిష్యత్తులో కూడా మరిన్ని పదవులు చేపట్టి ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు దిగంబర్, డీసీసీ కార్యదర్శి ఎర్రన్న, ఉప సర్పంచ్ శోభన్, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో ముగిశాయి.

# గ్రామ సభలో కీలక నిర్ణయాలు

**ఇందల్వాయి, ఫిబ్రవరి 09,( ప్రజా జ్యోతి న్యూస్):**
మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం బడ్జెట్ ప్రణాళిక పై గ్రామ సభను సర్పంచ్ లోకాని గంగామణి, గంగారాం అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మౌలిక సదుపాయాల కల్పన అభివృద్ధి పనులపై సుదీర్ఘ చర్చించి పలు కీలక తీర్మానాలు చేశారు. తాగునీటి సమస్య పరిష్కారమే లక్ష్యంగా గ్రామంలో ఎదురవుతున్న తాగనీటి ఎద్దడి దృష్టిలో ఉంచుకొని కొత్త బోరు బావుల ఏర్పాటుకు సభ ఆమోదం తెలిపిందని మీది వాడ ప్రాంతంలో ఒక కొత్త బోర్ వెయ్యాలని నిర్ణయించగా ఎస్సీ స్మశాన వాటిక వద్ద నీటీ సౌకర్యం కోసం సింగల్ ఫేస్ బోర్ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రోడ్ల మరమ్మత్తులు మరియు సిసి రోడ్లు గ్రామస్తుల విన్నపం మేరకు మురికి కాలువలపై సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. అలాగే గ్రామపంచాయతీ భవనం నుండి స్థానిక దేవాలయం వరకు పాడైన సీసీ రోడ్డుకు వెంటనే ప్యాచింగ్ పనులు మరమ్మత్తులు చేపట్టాలని నిర్ణయించారు. ఈ నిర్ణయాల పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రణాళిక బద్ధంగా పనులు చేపడితే గ్రామం ఆదర్శంగా మారుతుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యులు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్, కార్యదర్శి భరత్,కారోబార్ పోచయ్య, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికల కోసం పటిష్టమైన బందోబస్తు

## 1500 మంది సిబ్బందితో భద్రత ఏర్పాట్లు: పోలీస్ కమిషనర్




**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 9 ( ప్రజా జ్యోతి)**

మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు 11 -2--2026 జరగనున్న నేపథ్యంలో నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐపీఎస్ తెలిపారు. ఓటర్లు ఎలాంటి భయం లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో గొడవలకు పాల్పడితే నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఈ నెల 11న నిజామాబాద్ కార్పొరేషన్‌తో పాటు బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ నాలుగు ప్రాంతాల్లో మొత్తం 220 పోలింగ్ స్టేషన్లు ఉండగా, 4,94,954 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ నేపథ్యంలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్లు కమిషనర్ తెలిపారు.ఎన్నికల నిర్వహణ కోసం నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలో మూడు ప్లాటూన్ల తెలంగాణ స్పెషల్ పోలీస్ సిబ్బంది, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌ను మోహరించారు. అన్ని ప్రాంతాల్లో 24 గంటలపాటు నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి, నిరంతరం వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో భాగంగా 10 ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్, 12 స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్‌ను ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు అక్రమ మద్యం రవాణాపై నాలుగు కేసులు నమోదు చేసి 42.44 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దీని విలువ సుమారు రూ.22,926గా ఉంటుందని పేర్కొన్నారు.అదేవిధంగా నిజామాబాద్, ఆర్మూర్, బోధన్, భీంగల్ పరిధిలో 162 మందిని సంబంధిత తహసిల్దారుల ముందు హాజరు పరచి బైండోవర్ చేశామని తెలిపారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనపై టౌన్--1, టౌన్--3, బోధన్, భీంగల్, ఆర్మూర్ పోలీస్ స్టేషన్లలో ఐదు కేసులు నమోదు చేసినట్లు చెప్పారు.ఎన్నికల నేపథ్యంలో ఆయుధ లైసెన్సుదారులపై కూడా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ నాలుగు పట్టణాల్లోని 73 మంది వ్యక్తుల వద్ద ఉన్న గన్ లైసెన్సులను డిపాజిట్ చేయాలని ఆదేశించగా, మొత్తం 93 ఆయుధాలు డిపాజిట్ చేసినట్లు తెలిపారు. మిగిలిన 28 గన్ లైసెన్సులు బ్యాంకులకు చెందినవిగా వెల్లడించారు.ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడరాదని, అలా గుమిగూడితే బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 163 ప్రకారం కేసులు నమోదు చేస్తామని కమిషనర్ స్పష్టం చేశారు. అలాగే ఎన్నికల రోజు సాయంత్రం 5 గంటల తర్వాత బయటి ప్రాంతాల వారు ఎన్నికలు జరుగుతున్న ప్రాంతాల్లో ఉండకూడదని తెలిపారు.మొత్తంగా ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ముందస్తు జాగ్రత్తలతో 1500 మంది పోలీస్ సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ వెల్లడించారు. ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి ప్రశాంతంగా ఎన్నికలు జరిపేందుకు తోడ్పడాలని ఆయన కోరారు.

# రాష్ట్ర స్థాయి అబాకస్, పోటీల్లో సత్యశోధక్ విద్యార్థుల ప్రతిభ

## ఆరుగురు జాతీయ స్థాయికి ఎంపిక




**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 9 ( ప్రజా జ్యోతి)**

విశ్వం ఎడ్యుటెక్ స్కూల్ ల్యాబ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ కూకట్‌పల్లి పి.ఎన్.యం. ఉన్నత పాఠశాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి అబాకస్, వేదిక్ మ్యాథ్స్ పోటీల్లో సిరికొండ మండలంలోని సత్యశోధక్ పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి ప్రతిష్టాత్మక అవార్డులు సాధించారు. ఈ పోటీల్లో పాఠశాలకు చెందిన ఎనిమిది మంది విద్యార్థులు పాల్గొనగా, ఆరుగురు ఛాంపియన్లుగా నిలిచి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారు.

అబాకస్, వేదిక్ మ్యాథ్స్ విభాగాల్లో రాష్ట్ర స్థాయి ప్రథమ టాపర్లుగా యస్. అధిత్య (జూనియర్ లెవెల్--4), వి. సాధ్వి (సీనియర్ లెవెల్--5), బి. లక్ష్మి ప్రసన్న (వాల్యూమ్--2) నిలిచి ఛాంపియన్‌షిప్ సాధించారు. ద్వితీయ టాపర్లుగా బి. ప్రహర్ష (జూనియర్ లెవెల్--2), కె. రుగ్వేద (సీనియర్ లెవెల్--2), జి. అద్వైత్ రెడ్డి (వాల్యూమ్--6) నిలిచారు. అలాగే బెస్ట్ పర్ఫార్మర్‌గా తృతీయ స్థానంలో యన్. కార్తీక (విజువలైజేషన్), కె. రోహిత్ (వాల్యూమ్--4)లు జీనియస్ అవార్డులు అందుకున్నారు.ఈ సందర్భంగా విశ్వం ఎడ్యుటెక్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం. సతీష్ బాబు, సీఈఓ ఎం. హరిచరణ్‌లు విజేతలైన విద్యార్థులను అభినందించి ప్రత్యేక బహుమతులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అబాకస్, వేదిక్ మ్యాథ్స్ విద్యార్థుల్లో గణిత నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు సృజనాత్మకతను అభివృద్ధి చేసి, గణిత సమస్యలను వేగంగా పరిష్కరించే సామర్థ్యాన్ని కల్పిస్తాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో చదువుతూ రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరచి అవార్డులు సాధించడం గర్వకారణమని అన్నారు.రాష్ట్ర స్థాయి పోటీల్లో విద్యార్థులు సాధించిన విజయంపై పాఠశాల కరస్పాండెంట్ ఆర్. నర్సయ్య హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగారెడ్డి, పూజిత్ తదితరులు పాల్గొన్నారు.

# మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో సెక్షన్ 163 అమలు



**నిజామాబాద్ రూరల్ ఫిబ్రవరి, 9 ( ప్రజా జ్యోతి)**

మునిసిపల్ ఎన్నికలు--2026ను ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు నిజామాబాద్ డివిజన్ పరిధిలోని నిజామాబాద్, బోధన్, ఆర్మూర్, భీంగల్ పట్టణాల్లో భారత న్యాయ సంహిత (బీఎన్ఎస్ఎస్)లోని సెక్షన్ 163ను అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐపీఎస్ తెలిపారు. ఈ పట్టణాల్లో ఫిబ్రవరి 11న ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రజా శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఈ ఉత్తర్వులు జారీ చేసినట్లు వెల్లడించారు.ఈ ఉత్తర్వుల ప్రకారం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడరాదని ఆదేశించారు. సంబంధిత అధికారుల నుంచి ముందస్తు అనుమతి పొందినపుడే చట్టబద్ధమైన సమావేశాలు నిర్వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.సెక్షన్ 163 ఉత్తర్వులు ఫిబ్రవరి 9 సాయంత్రం 5 గంటల నుంచి ఫిబ్రవరి 14 ఉదయం 10 గంటల వరకు అమలులో ఉంటాయని పేర్కొన్నారు. ఈ ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. ప్రజలందరూ పోలీస్ శాఖకు సహకరించి ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు తోడ్పడాలని ఆయన కోరారు.


# ముగిసిన ఎన్నికల ప్రచార పర్వం

## ప్రలోభాలకు అభ్యర్థుల వ్యూహం

**భీమ్ గల్ ఫిబ్రవరి 9 (ప్రజాజ్యోతి)**

మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ప్రచార పర్వం సోమవారం నాటికి ముగిసింది. చివరి వరకు అధికార, ప్రతిపక్షాలు హోరాహోరీగా తలపడ్డాయి. ఓటరును ఆకట్టుకునేందుకు ప్రయత్నించాయి. పాటలు, ఆటలు, డప్పు వాయిద్యాలు, డీజేలతో హోరెత్తించాయి. అధికారికంగా సోమవారం సాయంత్రంతో ప్రచారం ముగిసినప్పటికీ కొందరు నాయకులు, అభ్యర్థులు తెరవెనుక ప్రచారానికి ప్రణాళిక వేసుకున్నారు. ప్రలోభాల వల విసురుతున్నారు. ప్రధానంగా ఎన్నికలకు ఒకరోజు ముందు పంపకాలకు సిద్ధమయ్యారు. డబ్బు, మద్యంతో పాటు నిత్యావసరాలు, , ఇతర బహుమతులను పెద్దఎత్తున అందజేయాలనుకుంటున్నట్టు తెలిసింది. గెలుపే లక్ష్యంగా ఖర్చుకు వారు వెనుకాడడం లేదు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను బీఆర్ఎస్,బీజేపీ, జనంలోకి తీసుకెళ్లగా.. ప్రభుత్వం ప్రవేశపెట్టినసంక్షేమ పథకాలపై అధికార పక్షం ప్రచారం చేసుకుంది. అదే సమయంలో ఎవరికి వారు స్థానిక సమస్యలపై హామీలు ఇస్తూ.. ప్రత్యర్థులపై ఆరోపణలు సంధిస్తూ ప్రచార పర్వాన్ని ముందుకు తీసుకెళ్లారు. ఓ దశలో తీవ్ర విమర్శలు చేసుకున్నారు. ఈ తంతుకు ఫుల్‌స్టాప్ పడింది. మునిసిపల్ ఎన్నికల ప్రచారం పర్వానికి గడువు ముగిసింది. సోమవారం సాయంత్రం 6 గంటల నాటికి ప్రచార రథాలు ఇళ్లకు చేరాయి. ఆఖరి రోజున కూడా అభ్యర్థులు భారీ స్థాయిలో జానాన్ని మోహరించారు. మంగళవారం పెద్ద ఎత్తున పంపకాలు జరిగే అవకాశం ఉంది. పోటీలో ఉన్న వారు గుట్టుగా సరంజామాను కొనుగోలు చేసి వాటిని కొందరు నమ్మకస్తుల ద్వారా రెండో కంటికి కనిపించకుండా ఓటర్లకు చేర్చాలని కూడా నిర్దేశిస్తారు. ప్రచారంలో పాల్గొన్న వారికి ఇప్పటికే ఒక విడత పంపకాలు పూర్తి చేశారు. మందు బాటిళ్ల పంపిణీ కూడ పెద్దఎత్తున సాగుతోంది

# సేవాలాల్ జయంతి సందర్భంగా ఆటల పోటీలు





**ధర్పల్లి :ఫిబ్రవరి/09 (ప్రజా జ్యోతి)**

నిజాంబాద్ జిల్లా ధర్పల్లి మండలం ఎస్బి తాండ లో సేవాలాల్ జయంతి ఉత్సవాలు సందర్భంగాశశాంక్ హాస్పిటల్, శశాంక్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో.. నిజాంబాద్ మరియు కామారెడ్డి ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్.. 11ఌ12. రోజున నిర్వహించడం జరుగుతున్నది.. దీనికి సహకరించిన డాక్టర్ కేతావత్ మోతిలాల్.. డాక్టర్ కేతవత్ చంద్రకళ కు స్వల్ప బండ తాండ యువకులు ధన్యవాదములు తెలిపారు.ఈ పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి పది వే లు. రెండవ బహుమతి ఆరు వే లు. ప్రతి టీం ఎంట్రీ ఫీజు.ఐదువందలు.భోజన సౌకర్యం కలదు. అని హంసర్ నాయక్, మేనేజ్మెంట్ సంప్రదించవలసిన నెంబర్.. తిరుపతి.. 8500837693.. నాయక్ భాయ్..8897420098. శేఖర్.8106049656..

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు పరిశీలించిన సర్పంచ్.

**రెంజల్, ఫిబ్రవరి 09(ప్రజాజ్యోతి):**

రెంజల్ మండలం మౌలాలి తాండ గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను సర్పంచ్ అశోక్ రాథోడ్ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అశోక్ రాథోడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో నిర్మిస్తున్నటువంటి ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. గ్రామానికి ఇప్పటివరకు 22 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని గ్రామానికి 22 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినటువంటి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి గ్రామం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఉప సర్పంచ్ ఉత్తమ్, లబ్ధిదారులు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు..

